MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 27-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# సూర్య గిరి ఎల్లమ్మ సన్నిధిలో కానుకల మాయాజాలం...

## భక్తుల సొమ్ము ఎటు పోతుంది...?





- అలయ కమిటీ డైరెక్టర్స్ లేకుండానే హుండీ లెక్కింపు... ఆవేదన వ్యక్తం చేస్తున్న డైరెక్టర్స్
- బోనాల ఉత్సవాలలో హుండీలో భక్తుల కానుకలు 4,20,382,రూపాయలు మరి ఆన్ లైన్ లెక్క ఎక్కడ...?
- రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో కానుకల దందా....?
- ఆన్ లైన్ లేదంటూనే.. పర్సనల్ అకౌంట్లలోకి చేరవేత...!
- మేము గుడికి సంబంధించిన వాళ్లమే" అంటూ భక్తులను నమ్మిస్తూ టోకరా!
- దేవాదాయ శాఖ,కమిటీ సభ్యులు జోక్యం చేసుకోవాలని భక్తుల డిమాండ్.!
- అమ్మవారి కానుకలు అమ్మవారికేనా? లేక వ్యక్తిగత జేబుల్లోకా...? భక్తుల అనుమానం...!
- వివరాలు అడిగితే విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన ఆలయ చైర్మన్
- అమ్మవారికి కానుకల రూపంలో ఆన్ లైన్ లో వచ్చిన అమౌంట్ ఎంత....?


2లో


**నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.**

## గిరిజన బాలికల హాస్టల్‌లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

రామంతాపూర్, సెప్టెంబర్ 26: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గిరిజన బాలబాలికల హాస్టల్‌లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న విద్యార్థి అభినందన్‌కు ఎడమ కంటికి తీవ్ర గాయమైంది. ఆ విషయం హాస్టల్ వార్డెన్ కానీ, సిబ్బంది కానీ తమకు సమాచారం ఇవ్వలేదని వికారాబాద్ జిల్లా సాలాన్నితండాకు చెందిన విద్యార్థి తండ్రి భాస్కర్ నాయక్ ఆరోపించారు. రెండు రోజుల కిందట బేగంపేట విద్యార్థి శ్రీవర్ధన్‌కు తీవ్ర గాయమైనప్పటికీ వారి తల్లిదండ్రులకు కూడా సమాచారం అందించలేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. హాస్టల్‌లో సరైన నిర్వహణ పనులు చేపట్టడంలేదని, విద్యార్థులు ఉంటున్న గదిలో దుర్వాసన వెదజల్లడంతోపాటు ఎలుకలు సంచరిస్తున్నాయని ఆరోపించారు.





8లో


## పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత ప్యాకేజీ టూర్

# ఆర్కే పురంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఆర్కేపురం రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేఆర్ భవన్ వద్ద ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు, భూస్వాములకు ఎదురొడ్డి నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బహుజనుల ఆత్మగౌరవ పోరాటానికి ఆమె ఒక గొప్ప నిదర్శనమని, ఆమె చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం, రజకుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, ఎల్లన్న, తిలక్, నగేష్, రాజు, శ్రీశైలం, ఆంజనేయులు, నరసింహ, తిరుపతి, డల్లి, శ్రీకాంత్, శ్రీను, పాండు, యాదయ్య, భాస్కర్, సైదులు, రమేష్, సాయి, ప్రసాద్, చింప్రయ్య, కృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 26:** అణగారిన వర్గాల హక్కుల కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక అన్యాయాలను ఎదురించి, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా ఆమె ప్రదర్శించిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. వెనుకబడిన తరగతుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, సహాయ అధికారులు అమర్ జ్యోతి, అమర్నాథ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, టీఎన్జీవోస్ నాయకులు జావిద్ అలీ, రవి, రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు నామాల నగేష్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు కూర వేణుగోపాల్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సూర్య గిరి ఎల్లమ్మ సన్నిధిలో కానుకల మాయాజాలం...భక్తుల సొమ్ము ఎటు పోతుంది...?

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా:మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలోని ప్రసిద్ధ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయంలో ఆన్ లైన్ అక్రమ వసూళ్ల దందా... బోనాల పర్వదినం సందర్భంగా కానుకల విషయంలో తీవ్ర వివాదం నెలకొన్నది.. అమ్మవారికి కట్నాలు, కానుకలు ఇవ్వడానికి ఎలాంటి ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లు చేయవద్దని ఈ ఓ దేవాలయ గోడలపై పెద్ద అక్షరాలతో బోర్డు రాసి పెట్టిన కమిటీ సభ్యుల కళ్లముందే కొందరు వ్యక్తులు తమ పర్సనల్ మొబైల్ నంబర్లు చెప్పి, భక్తుల నుండి తమ వ్యక్తిగత అకౌంట్లలోకి డబ్బులు వేయించుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే "మేము గుడికి సంబంధించిన వాళ్లమే" అని కట్టుకథలు చెబుతూ భక్తులను నమ్మిస్తున్నారని, ఇదంతా దేవాదాయ కమిటీకి తెలిసే జరుగుతోందని భక్తులు విమర్శిస్తున్నారు. గుడికి వచ్చిన కానుకల లెక్కలు పారదర్శకంగా ఉండాల్సిందిపోయి, ఇలా వ్యక్తిగత ఖాతాల్లోకి మళ్లించడం ఏమిటని, ఆ డబ్బు నిజంగా అమ్మవారి ఖాతాలోకి వెళ్తోందా? లేక వ్యక్తిగత జేబుల్లోకి వెళ్తోందా? అని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న ఆన్ లైన్ వసూళ్లపై విచారణ జరిపి, భక్తులు సమర్పించే ప్రతి రూపాయి లెక్క తేల్చాలని, దోషులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.





# రామప్ప దేవాలయంను సందర్శించిన పోర్చుగల్ దేశస్తులు

**వెంకటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 26:** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం పోర్చుగల్ దేశానికి చెందిన నికోలెట్టా మత్సూర్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్, బద్రు, శ్రీనివాస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ రత్న కాలనీ 'లడ్డూను' 2 లక్షలకు కైవశం చేసుకున్న సురేష్ శిరీషా దంపతులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్ పేట్ సర్కిల్ పరిధిలో దావుత్ ఖాన్ గూడలోని శ్రీ రత్న కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను, అదే కాలనీకి చెందిన బనావత్ సురేష్ నాయక్, శిరీషా దంపతులు వేలం పాటలో 2 లక్షలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శ్రీ రత్న కాలనీ గణనాథుని లడ్డు తీసుకోవడానికి గత ఏడాది నుంచి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. భగవంతుని కృపతో ఈ సంవత్సరం లడ్డు ప్రసాదం దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గణనాథుని కృపతో ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి యాదయ్య, సభ్యులు వాసుదేవరెడ్డి, శ్రీరాం కుమార్, శ్రీనివాస్ రావు, మధు, డేనియల్, విజేందర్, కార్తీక్, దేవేందర్, దివాకర్, కిరణ్, రాజేందర్, రాజు, జి. ఎల్. విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ వరసిద్ధి వినాయకుడి లడ్డూ రూ. 10.21 లక్షలకు కైవసం చేసుకున్న జల్లి శ్రీశైలం



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ ఖానాపూర్ గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక ప్రధాన మండపం వద్ద నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం నడుమ వైభవంగా సాగింది. తీవ్ర పోటీ నెలకొన్న ఈ వేలం పాటలో జల్లి శ్రీశైలం కుటుంబ సభ్యులు పది లక్షల ఇరవై ఒక్కవేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూను కైవసం చేసుకున్న జల్లి శ్రీశైలం కుటుంబ సభ్యులను మండప నిర్వాహకులు, స్థానిక ప్రజలు అభినందించారు. స్వామివారి కృపాకటాక్షాలతో గ్రా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# మార్కండేయనగర్‌లో గణనాథుడి లడ్డూకు విశేష స్పందన, 77 వేలకు కైవసం చేసుకున్న కృష్ణ

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ డివిజన్ మార్కండేయనగర్ కాలనీలో బస్తీ కమిటీ, నవోదయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి లడ్డూ వేలం నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన వేలం పాటలో కృష్ణ 77 వేల రూపాయలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీ కమిటీ పెద్దలు మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. లడ్డూను దక్కించుకున్న కృష్ణ కుటుంబంపై గణనాథుడి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ పెద్దలు ఎర్వ సత్యనారాయణ, వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గద్దె కృష్ణ,పొదుపు సంఘం అధ్యక్షుడు పగడిమర్రి సూర్యనారాయణ,బస్తీ కమిటీ అధ్యక్షుడు విడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, గద్దె యాదగిరి, మునిగపాటి విష్ణు, మామిడి శెట్టి శ్రీనివాస్, కైరం కొండ శంకర్, తిరునగర్ లక్ష్మణ్, శిరందాసు నరేందర్,యాంజల మహేష్ రాజ్,ముషం నరేష్, లింగం, ధనంజయ, నవోదయ యూత్ అధ్యక్షుడు కోట పవన్, భానుచందర్, విజయ్ యాదవ్, మధు గౌడ్, కుమ్మరి నరేందర్, శశిరాజ్, లలీప్ యాదవ్, శివ, పారేపల్లి నరసింహా, చిన్నారులు మహిళ మణులు, తదితరులు పాల్గొన్నారు.





# మునుగోడులో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం రజక సంఘం మండల అధ్యక్షులు బాతరాజు సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, త్యాగం అమూల్యమైనవని కొనియాడారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం నైజాం నవాబులు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా చైతన్యానికి, హక్కుల పోరాటానికి ఐలమ్మ నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రెవెల్లి సైదులు,రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు రెవెల్లి అంజయ్య, రెవెల్లి



సైదులు,మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, మారగోని అంజయ్య గౌడ్,ముచ్చపోతుల నరసింహ,దుబ్బ వెంకన్న,రెవెల్లి సత్తయ్య,అక్కెనపల్లి సతీష్, కట్టేకుంట్ల నవీన్,అయితగోని లింగస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ప్రజాప్రతినిధులపై వివక్షను సహించం...

## సర్పంచ్ కాశమ్మను పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వంగూరు):** రేవంత్ రెడ్డి పాలనలో ఎస్సీ ప్రజాప్రతినిధులపై వివక్ష పెరుగుతోందని, అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు విడుదల చేయకుండా, గ్రామాల అభివృద్ధికి సహకరించకుండా ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం జాజాల గ్రామ సర్పంచ్ కాశమ్మను శనివారం ఆయన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కోడి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పనుల కోసం కాశమ్మ తన బంగారు నగలను తాకట్టు పెట్టి పనులు చేపట్టారని తెలిపారు. అయినప్పటికీ ఆమెకు బిల్లులు చెల్లించకుండా మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ఎస్సీ మహిళా సర్పంచ్ పట్ల అనుచితంగా మాట్లాడటం, బిల్లులు రాకుండా అడ్డుకోవడం సరికాదని అన్నారు. దళితుల సంక్షేమం, గౌరవం గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం.. దళిత మహిళా ప్రజాప్రతినిధి కాశమ్మకు జరిగిన అన్యాయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాశమ్మకు సంబంధించిన బిల్లుల విషయంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, ఉద్దేశపూర్వకంగా బిల్లులు నిలిపివేస్తే సహించబోమని హెచ్చరించారు. అనంతరం పొల్కంపల్లి గ్రామంలో అంకు సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన




చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పొల్కంపల్లి, కొండారెడ్డిపల్లి సబ్‌స్టేషన్లను సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకు నారమ్మ, ఎడ్మ సత్యం, అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, గణేష్ రావు, నరేందర్ రావు, మంద రాజేందర్ రెడ్డి, శ్రీపతి రావు, సుగూర్ బాబు, కర్ణాకర్ రావు, అంకూర్ అంజి, లక్ష్మణ్, కుర్ర వంశీ, ఎల్లా గౌడ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు జూపల్లి జంగయ్య, అంకు సురేందర్, పుప్పాల రవీందర్, పుల్లయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అంకు రాములు, అంకు గోపాల్, రవి యాదవ్, సుర్వి శంకర్, సీపీఎం బాలయ్య, సురేష్ యాదవ్, సయ్యద్ ముజాహిద్, జైపాల్ యాదవ్, వేముల గోపాల్, పర్వతాలు, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

## రావిచెడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో వార్డు సభ్యుడు, రజక సంఘం అధ్యక్షుడు సోమరాజు రవికుమార్ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం దొరలు, రజాకార్లకు ఎదురొడ్డి పోరాడిన ధీరవనితగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రజక సంఘం అధ్యక్షుడు సోమరాజు రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రజక సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని చాకలి ఐలమ్మ సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రజక సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపాలరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి, కౌన్సిలర్లు అశోక్, గణేష్, అఖిల, యాదిరెడ్డి, గిరిజా, శేఖర్, లలిత, మోహన్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మహమూద్, మొయిన్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రజక సంఘం నాయకులు వెంకటేష్, శంకర్, పెంటీరాజ్, మల్లేష్



తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రజక సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరవనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# శిల్పారామంలో ఆకట్టుకుంటున్న గుజరాత్ హ్యాండ్ క్రాఫ్ట్స్ ఉత్సవ్....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం, మాదాపూర్ లో గుజరాత్ ప్రభుత్వ పరిశ్రమలు మరియు ఖనిజాల శాఖకు చెందిన ఇండస్ట్రియల్ ఎక్స్‌టెన్షన్ కాటేజ్ (ఇండెక్స్-సి) ఆధ్వర్యంలో లిఅక్టోబర్ 4 వరకులినిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఉత్సవ్ – 2026" సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ఉత్సవ్ లో అద్దాలతో తయారు చేసిన దాండియా లెహంగాలు, చీరలు, గృహ అలంకరణ వస్తువులు, ఆర్టిఫిషియల్ జ్యువెలరీ, పటోళా చీరలు, అజ్రాక్ బ్లాక్ ప్రింట్, వుడ్ వర్క్ మొదలైన ఎన్నో రకాల హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన శ్రీమతి పద్మశ్రీ బృందం భరతనాట్య ప్రదర్శనతో అలరించారు. గంగణపతిమ్, హిమగిరితనయే, కునిండాడో రంగ, మురుగన్ కౌతం, చంద్రచూడా, ఇన్నాళే,



దశావతార, గజవదన అంశాలను పర్ణిక, పద్మశ్రీ, హిమనీ, శ్వేతా, తరిణి, చంద్ర, అవ్యధ, చిత్రా లు ప్రదర్శించి మెప్పించారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం

**అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా: మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు తనపై అసత్య ప్రచారం చేయడం తగదని మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ హెచ్చరించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు రూ.95 కోట్లతో పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 2న మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అలాగే మహబూబ్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని నాలుగు ప్రధాన కూడళ్లలో ఆర్చిలను ఏర్పాటు చేయడంతో పాటు 22 వార్డుల్లో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అక్టోబర్‌లో వీధి వ్యాపారులకు కేటాయించిన 59 దుకాణ సముదాయాలను ప్రారంభిస్తామని, రూ.10 లక్షల నిధులతో మటన్, ఫిష్ మార్కెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ సిబ్బంది ఎంతో శ్రమించి కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారని అన్నారు. నిమజ్జనంపై కొందరు విమర్శలు చేయడం సరికాదని, మాట్లాడే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. గత పాలకులు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని అన్నారు. తాను అవినీతికి పాల్పడినట్లు ఎవరైనా నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని రత్నమాల సవాల్ విసిరారు. బీసీ మహిళ చైర్మన్‌గా ఉండటాన్ని జీర్ణించుకోలేక కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ అభివృద్ధి, చిరు వ్యాపారుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అభివృద్ధికి సహకరించకుండా బురదజల్లే ప్రయత్నాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు కొల్లోజు రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# పాఠశాల అవసరాల కోసం అవోపా సేవా కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊరుకొండ):** కల్వకుర్తి అవోపా యూనిట్ ఆధ్వర్యంలో ఊరుకొండపేట ఉన్నత పాఠశాలకు శనివారం బీరువాను బహూకరించారు. పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవోపా సభ్యులు ఈ బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, అవోపా కల్వకుర్తి యూనిట్ అధ్యక్షుడు కలిమిచర్ల రాఘవేందర్, కార్యదర్శి యాద శోభన్ బాబు, ఆర్థిక కార్యదర్శి కల్వ ఆంజనేయులు, సీనియర్ సభ్యులు గాదే కుమారస్వామి, పాలుట్ల జంగయ్య, కలిమిచర్ల కావ్యతో పాటు కల్వకుర్తి, ఊరుకొండ ప్రాంతాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అవసరాలకు ఉపయోగపడేలా బీరువాను అందించిన అవోపా కల్వకుర్తి యూనిట్ సభ్యులను పలువురు అభినందించారు. విద్యాభివృద్ధికి తోడ్పడే సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# పద్మశాలిపురంలో వైభవంగా గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి పద్మశాలిపురంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రీన్ సిటీ లార్డ్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ యంజాల మహేష్ రాజ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గురువారం రాత్రి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ శోభాయాత్రను వైభవంగా ప్రారంభించారు. కాలనీకి చెందిన యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడిని ఊరేగించారు. జై గణేష్ నామస్మరణలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం గణనాథుడిని జలపల్లి పెద్ద చెరువుకు తరలించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

# బాబుల్ రెడ్డి నగర్ మహారాజ్ లడ్డూ 5 లక్షలకు దక్కించుకున్న దుర్గా టిఫిన్ సెంటర్ రవి, కిషోర్



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ బిఆర్ఎస్ కా మహారాజ్ 101 కిలోల వినాయకుని లడ్డూను వేలం పాటలో దుర్గా టిఫిన్ సెంటర్ రవి, కిషోర్ 5 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. అలాగే 21 కిలోల లడ్డూను సోమ సందీప్ గుప్తా 1 లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీజేఎఫ్ రాష్ట్ర 11వ మహాసభలపై సమీక్ష సమావేశం

### నాయకులకు దిశానిర్దేశం చేసిన వ్యవస్థాపకుడు కాశపోగు జాన్



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 26:** తెలంగాణ దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర 11వ మహాసభల నిర్వహణకు సంబంధించి శనివారం సంగారెడ్డిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీజేఎఫ్ వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ ముఖ్య అతిథిగా హాజరై మహాసభల ఏర్పాట్లపై సమీక్షించారు. మహాసభల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లపై కాశపోగు జాన్ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో దళిత జర్నలిస్టులు ప్రతినిధులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, కార్యనిర్వాహక కార్యదర్శి వరిగుంతం శంకర్, ఉపాధ్యక్షుడు దశరత్, మోహన్, బుచ్చయ్య, మద్దెల పోచయ్య, ఆవుల మల్లేశం, దాసు, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ పంచాయతీలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిన్నకాపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె చేసిన పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాకాల నరసింహ, రుద్రారపు లక్ష్మణ్, ఈరమళ్ళ దయాకర్, గ్రంథాలయ చైర్మన్ కొండ శేఖర్,నాయకులు వలిగొండ సత్యనారాయణ, నందిపాటి మహేష్, పల్లపు ప్రశాంత్, మెట్టు వెంకటేశం, పొలిమేర దశరథ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ : డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి

### కడ్తాల్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కడ్తాల్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి హాజరై రజక సంఘం నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పిడికిలెత్తి నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనిత అని అన్నారు. మహిళా లోకానికి ఆమె జీవితం, పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అన్యాయానికి ఎదురు నిలిచి ధైర్యంగా పోరాడిన ఆమె తెగువను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడంతో పాటు, ఆమె మనుమరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, శేఖర్, నరసింహ, బాలరాజు, శ్రీరాములు, సిలివేరు నరసింహ, సిలువేరు శేఖర్, సోమరాజు వెంకటేష్, కరుణాకర్, హైతరాజు శ్రీను, అంజయ్య, వెంకటయ్య, సోమరాజు సందీప్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోస్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పడకల్‌లో ఘనంగా జల్ అర్బన్ దివస్

### వనమహోత్సవంలో మొక్కలు నాటిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో జల్ అర్బన్ దివస్‌ను పురస్కరించుకుని వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామీణ నీటి సరఫరా విభాగం సహాయ కార్యనిర్వహణ అధికారి ప్రణీత్, ఉపసర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్, వార్డు సభ్యులు, నీటి సరఫరా సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకుడు జంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, మొక్కల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్‌పై యూత్ కాంగ్రెస్ కీలక సమావేశం




**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షులు మహిపాల్ యాదవ్ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీకి సంబంధించిన ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు.జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు,నాగేందర్ రెడ్డి, డిస్టిక్ ఇన్చార్గ్ రాంరెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, కార్యాచరణకు సంబంధించిన నిర్ణయం తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు విన్నవించారు. ఈ సమావేశంలో చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లుగారి కార్తీక్ రెడ్డి, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం ప్రశాంత్ రెడ్డి, నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాంరెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ఎం.డి. జాఫర్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్‌పల్లి మండల ఉపాధ్యక్షులు శశికాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ రామ్ రెడ్డి హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఎన్‌రోల్‌మెంట్ చేసుకునేలా గ్రామాలు, మండలాల వారీగా అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియకు సంబంధించి త్వరితగతిన కార్యాచరణ రూపొందించి, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు.

## జావాజ్ అంజయ్య మృతికి మట్ట వెంకటయ్య గౌడ్ సానుభూతి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన జావాజ్ అంజయ్య మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంజయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. అంజయ్య మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. అంజయ్య మృతి పట్ల గ్రామస్తులు, బంధువులు సంతాపం వ్యక్తం చేశారు.



## విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో రైతులకు విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేసి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నకాపర్తి, ఆరెగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. వర్షాలు సక్రమంగా లేక పంటలకు నీటి అవసరం పెరిగిన సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. చిన్నకాపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో ప్రస్తుతం చిన్నకాపర్తి ఫీడర్ మాత్రమే పనిచేస్తోందని, పిట్టంపల్లి, బొంగోని చెరువు ఫీడర్లు పనిచేయడం లేదని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు

## భారతీయ యువజన సంగం లడ్డూ 2,91,000/-



**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ :** సైబరాబాద్ పరిధిలో ని దర్గా లో భారతీయ యువజన సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. ఈ వేలంలో గణేష్ లడ్డూను షాంలేట్ చేతన్ కుమార్, షాంలేట్ ప్రవీణ్ కుమార్ సభ్యులు రూ. 2,91,000/- లకు లడ్డు ను దక్కించుకున్నారు. లడ్డూ, సొంతం చేసుకున్న వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షుడు గోలి కిష్టయ్య ఆధ్వర్యంలో రజక సంఘ భవనంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోలి కిష్టయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి దొరల గడీలను బద్దలు కొట్టిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రధాన కార్యదర్శి గుండెపురి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు గోలి నరసింహ, కార్యవర్గ సభ్యులు గోలి ఆంజనేయులు, వడ్డేపల్లి రాములు, రజక సంఘం నాయకులు గోలి బిక్షమయ్య, గోలి శంకరయ్య, గోలి దుర్గయ్య, గోలి మల్లేష్, గోలి నరేష్, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి : సర్పంచ్ గోవర్ధన్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని బీరెల్లిగూడెం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ పలు సూచనలు ఇచ్చారు. పిల్లలకు పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం గురించి మరియు తల్లిదండ్రులు- పిల్లల భాగస్వామ్యంతో పాటలు పాడడం, చిత్రలేఖనం, పాత్రధారణ ,పద్యాలు చెప్పడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఈసీసీఈడే జరుపుకోవాలని సూపర్వైజర్ మిర్యాల నాగమణి అన్నారు. ఉప సర్పంచ్ దోటి వెంకటేశ్వర్లు,వార్డ్ మెంబర్స్, దాసరి మహారాజు,దాసరి రమ్య రాంబాబు,గ్రామ కార్యదర్శి సిహెచ్ వెంకన్న ,దాసరి సత్యనారాయణ,అంగన్వాడి టీచర్ కే నిర్మల ,ఆయా ,గర్భిణీలు, బాలింతలు ,పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## ఘనంగా జీఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 26 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై ముందుగా వారు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. దొరల దౌర్జన్యాలకు తలవంచక, రజాకారుల పెత్తనానికి భయపడక, అన్యాయానికి ఎదురునిలిచి అనగారిన ప్రజల గొంతుకగా మారిన ధీరవనిత అని తెలిపారు. అటువంటి గొప్ప యోధురాలి జయంతి వేడుకలను మన జీఎం ఆఫీసులో జరుపుకోవడం మనందరికీ ఎంతో సంతోషకరం, గర్వకారణం అని అన్నారు. ప్రజాస్వామ్య పోరాటాలకు మార్గదర్శి చాకలి ఐలమ్మ నేటి యువత, ముఖ్యంగా మహిళలు ఆమె ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మన సమాజంలో న్యాయం, సమానత్వం కోసం పనిచేస్తూ, కష్టపడే తత్వానికి గుర్తింపునివ్వడమే మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్,



ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డిజిఎం పర్సనల్ సిహెచ్.అశోక్, సీఎం ఓఏఐ జాయింట్ సెక్రటరీ కె.రవి, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ ,ఏజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్.ఆర్. కె. ప్రసాద్, డిజీఎమ్ సర్వే భూక్య దేశాయ్, ఎస్ అండ్ పిసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పిఓ పర్సనల్ ఎం.కార్తీక్, డి వైఎఫ్ఎం ఎఫ్ అండ్ ఏ ఏ. సరిత, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ జిఎం ఆఫీస్, గీతిక జిఎం ఆఫీస్ అధికారులు, ఉద్యోగులు తథా ఇతరులుపాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాంలు అందజేసిన సర్పంచ్ లింగయ్య



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మండలములోని చోల్లేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ కదిరే లింగయ్య శనివారం యూనిఫాంలు పాఠశాల ఉపాధ్యాయులతో ,ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు...విద్యార్దులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులూ ప్రారంభించారు. సెక్రటరీ పుష్ప,పాఠశాల హెడ్మాస్టర్ రాజేష్. ఉప సర్పంచ్ వనం అనవరావతి, జనీగేల సైదులు,వనం వెంకన్న, వార్డు సభ్యులు గ్రామస్తులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** తుంగతుర్తి నియోజకవర్గస్థాయి ఎస్జిఎఫ్ కబడ్డీ టోర్నమెంట్-2026 మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ వెంకెపల్లిలో శనివారం నిర్వహించారు. ఎస్జిఎఫ్ కబడ్డీ టోర్నమెంట్ అండర్ 14, అండర్ 17 క్రీడలను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,వెంకేపల్లి సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో నైపుణ్యం పొందాలని, విద్యార్థులందరూ క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. క్రీడలతోనే శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య,వెంకులు,పిఈటి లు కల్పన, సమత, ఉపేందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పాల్వాయి నాగయ్య, తోనుకునూరి సైదులు, పసుల అశోక్ యాదవ్ ,పవన్ రెడ్డి,నాగార్జున, పాల్వాయి కార్తీక్,వార్డు మెంబెర్స్, ఉపాధ్యాయులు షాబుద్దిన్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ..!

-నిడవెల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో..

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..



**కేశంపేట, క్రైమ్ మిర్రర్:** అన్యాయాన్ని ఎదిరించి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నిడదవెల్లి గ్రామంలో గ్రామ రజక సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకొని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐలమ్మ చూపిన వీరత్వం, ధైర్యం, అన్యాయాన్ని ప్రతిఘటించే తత్వం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్,మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ నర్సింగరావు,మాజీ పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్,విశ్వనాథం, జమాల్ ఖాన్, పల్నాటి సురేందర్, ఆంజనేయులు, ఆమేర్, తదితరులు, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఉప సర్పంచులు,రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఐలమ్మ ధైర్యం.. అందరికీ స్ఫూర్తి!

జీఎం కార్యాలయంలో ఘనంగా ఐలమ్మ జయంతి



**మందమర్రి: సెప్టెంబర్ 26 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మవిశ్వాసం నేటి సమాజానికి, ముఖ్యంగా మహిళలకు ఎంతో స్ఫూర్తినిస్తాయని మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ అన్నారు. శనివారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... భూమి కోసం, తిండి కోసం, ఆత్మగౌరవం కోసం దొరల అన్యాయాలను, రజాకారుల పెత్తనాన్ని ఎదిరించి నిలిచిన గొప్ప ధీరురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. పేద ప్రజల గొంతుకగా నిలిచిన ఆమె జయంతి వేడుకలను మన కార్యాలయంలో జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. సమాజంలో అందరికీ సమానత్వం, న్యాయం దక్కాలని, కష్టపడే తత్వానికి విలువ ఇవ్వడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం జి.ఎల్.ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సీహెచ్.అశోక్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ కె.రవి, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, ఏజీఎం ఆర్.వి.ఎస్.ఆర్.కే.ప్రసాద్, డీజీఎం భూక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పీఓ ఎం.కార్తీక్, డివైఎఫ్ఎం ఏ.సరిత, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గీతికతో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

పోల్కంపల్లిలో ఘనంగా వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో అంకు సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ హోలీ శ్రీనివాసరెడ్డి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయమని అన్నారు. భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం పోరాడిన వీరవనితగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకు నారమ్మ, ఎద్మ సత్యం, అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహా గౌడ్, గణేష్ రావు, నరేందర్ రావు, మంద రాజేందర్ రెడ్డి, శ్రీపతి రావు, సుగూర్ బాబు, కర్ణాకర్ రావు, అంకూర్ అంజి, లక్ష్మణ్, కుర్ర వంశీ, ఎల్లా గౌడ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు జూపల్లి జంగయ్య, పుప్పాల రవీందర్, పుల్లయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అంకు రాములు, అంకు గోపాల్, రవి యాదవ్, సుర్వి శంకర్, సీపీఎం బాలయ్య, సురేష్ యాదవ్, సయ్యద్ ముజాహిద్, జైపాల్ యాదవ్, వేముల గోపాల్, పర్వతాలు, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం - 3200 మందికి అన్నదానం



**క్రైమ్ మిర్రర్ చందానగర్:** సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్, గంగారంలోని ఫౌండేషన్ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్‌లి హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు నిరాశ్రయులకు కడుపునిండా భోజనం అందించారు. దాదాపు 3200 మందికి పైగా ఈ అన్నదానంలో పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. "ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి బాధ తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు అనే గొప్ప సంకల్పంతోనే ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించాము. గత 5 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. సమాజ సేవే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి రోజూ అన్నదానం చేసేలా కృషి చేస్తాము. మా సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు మరియు స్థానిక యువకులు ఎంతో కృషి చేశారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను స్థానిక ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంగళపూర్ నంది పల్లె గ్రామాలలో పోషణ మాసం ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం లో సిడిపివో వీరలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలను మరియుజుజజజు దే కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ సెంటర్లో అందించే పోషకాహారం తల్లులు పిల్లలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రానికి పంపించే పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య ఏ విధంగా నేర్పుతామో పిల్లల శారీరక మానసిక భాషాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందనేది తల్లులకు వివరించి చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడీ టీచర్లు సరోజన రజిత ఆయాలు గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు



# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత ప్యాకేజీ టూర్

**వెంకటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 26:** ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టర్ మరియు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ములుగు గోవిందరావుపేట్, మంగపేట, వెంకటాపురం, వెంకటాపూర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు పర్యాటక ప్యాకేజ్ టూర్ నిర్వహించారు. ఈ ప్యాకేజ్ టూర్ లో 140 మంది విద్యార్థులు విద్యార్థులు ములుగు జిల్లాలోని నూతన కలెక్టరేట్ భవన్ నుండి అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ సంపత్ రావు,డిస్ట్రిక్ట్ టూరిజం నోడల్ ఆఫీసర్ ధర్మానాయక్ జెండా ఊపి ప్యాకేజ్ టూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను మొదట జాకారంలోని శివాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ గా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని, రామప్ప సరసుని ఆ తర్వాత తాడువాయి అభయారణంలోని జలగలంచ పోర్ట్ ను, వ్యూ పాయింట్ని సందర్శించారు వీరికి డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ చరిత్ర పర్యాటక రంగం మరియు ఫారెస్ట్ వివిధ రకాలైన మొక్కల గురించి అటవీ సంపద గురించి




విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టూరిజం నోడల్ ఆఫీసర్ ధర్మానాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి సుధీర్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి నాయిని వీరేందర్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, టూరిజం లైసెన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, యువ టూరిజం క్లబ్స్ ఇన్చార్జి ఆఫీసర్స్ డాక్టర్ రహీం మహమ్మద్, కందాల కార్తీక్ రెడ్డి, చరణ్ సింగ్, రవీందర్ నాయక్, శ్రీనివాస్, టూరిజం గైడ్ విజయ్, టూరీస్ట్ పోలిసులు శ్రీకాంత్, బద్రు, శ్రీనివాస్, ఫారెస్ట్ గార్డ్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: టీయూడబ్ల్యూజే[ఐజేయు]

### మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎంపిక

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూర్ మండల అధ్యక్షుడిగా కర్నాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్, కోశాధికారిగా నారాబత్తుల రవీంద్రచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి టి యు డబ్ల్యూజే (ఐజేయ)నల్గొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాటల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్‌రెడ్డి, మొగుదాల వెంకటేశంగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్,ఎజాస్, నటవ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు, ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరంగా ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున ఐక్యంగా



పనిచేయాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు అన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల స్వామి, ఎరుకల వంశీకృష్ణ, మాదగోని శ్రీనివాస్, బొల్లం పరమేష్,గంట శ్రీను, గంట విజయ్, సంగెపు మల్లేష్, జయకృష్ణ, ఆవుల శేఖర్, సంగెపు మల్లిఖార్జున్, దోటి లింగస్వామి, అబ్బరబోయిన రవి పలువురు జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అండర్-19 హైదరాబాద్ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన అక్కి ఆశ్రిత గౌడ్

### చదువులో ప్రగతి... క్రీడల్లో ప్రతిభ... ఇదే లార్డ్స్ విద్యార్థుల విజయపథం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**అండర్-19 హైదరాబాద్ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన లార్డ్స్ 10వ తరగతి 2026--27 విద్యార్థిని అక్కి ఆశ్రిత గౌడ్. బీసీసీఐ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 9వ తేదీ నుండి కేరళలోని తిరువనంతపురంలో జరగనున్న అండర్-19 టీ20 మ్యాచ్‌లలో ఆశ్రిత గౌడ్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ, లార్డ్స్ విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ తమ ప్రతిభను చాటిచెబుతూ పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలుస్తున్నారని అన్నారు. గతంలో కూడా హైదరాబాద్ జూనియర్ ప్రో కబడ్డీ ఛాంపియన్‌షిప్‌ను లార్డ్స్ విద్యార్థులు సొంతం చేసుకున్న ఘనతను ఆయన గుర్తుచేశారు. అక్కి ఆశ్రిత తన పట్టుదల, కృషి, ప్రతిభతో అండర్-19 హైదరాబాద్ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికై గొప్ప విజయాన్ని సాధించినందుకు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆమెకు వెన్నంటి ఉండి నిరంతరం ప్రోత్సహిస్తూ, శిక్షణనిస్తూ ముందుకు నడిపించిన ఆమె కోచ్ మరియు తండ్రి అక్కి ఈశ్వర్ గౌడ్ ని అభినందించారు. అనంతరం లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తరఫున అక్కి ఆశ్రిత గౌడ్‌ను



ఎ.ˇ ు న ం గా సన్మానించి, ఆమె తన క్రికెట్ జీవితంలో మరెన్నో విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, లార్డ్స్ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలుస్తున్నారని కొనియాడారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, నేటి విద్యార్థినీ విద్యార్థులు ఆడ, మగ అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందుకు అక్కి ఆశ్రిత సాధించిన విజయం చక్కటి నిదర్శనమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డీన్ సతీష్ గౌడ్, ప్రిన్సిపల్ ఎం.ఎల్. మరియన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అక్కి ఆశ్రిత తన క్రికెట్ జీవితంలో మరెన్నో గొప్ప విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.



# ఈదమ్మ కుటుంబానికి పాపిశెట్టి రామన్న అండ

### పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన లండం ఈదమ్మ మృతి చెందడంతో ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఈదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పాపిశెట్టి రాము, కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్న మండలి సభ్యులు శ్రీను నాయక్, చింటూ, శివ, చిన్న జంగయ్య, వెంకటయ్య, యాదయ్య, రమేష్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోషక మాంస కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామంలో పోషక మాంసం కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్లో నిర్వహించారు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, విద్య, ఆరోగ్య సేవలను అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సి సి ఈ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు చిన్నారులు, మహిళలు, గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను అందించారు. గ్రామంలో చేపట్టిన కార్యక్రమాలను అధికారులు, సిబ్బంది పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రగతిపై ప్రత్యేక దృష్టిగ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, విద్య, ఆరోగ్య సేవలను అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు , సర్పంచ్ ఆవుల సునీత, స్కూల్ హెచ్ఎం శాంతకుమారి, హెల్త్ సూపర్వైజర్ శ్యామల, మల్లీశ్వరి హేమలత సుజాత సంధ్య భాగ్యమ్మ రజిత తదితరులు పాల్గొన్నారు



